# ఆమెకోసం

రచన:
శ్రీ ఆర్. రామచంద్రరావు

సావిత్రి అందం నన్ను ముగ్ధుణ్ని చేసింది. నేను ఆమెతో రెండేసార్లు మాట్లాడాను. ఆ క్షణాలను మరువలేను. నాకెంతో హాయనిపించింది ఆమెతో మాట్లాడినంతసేపు. సావిత్రి నాకు దూరపు చుట్టరికం. ఆమెను నేను మొదట తునిలో కలుసుకున్నాను.

తునిలో నా స్నేహితుడు రాజు వుద్యోగం చేస్తున్నాడు. నేను అతన్ని చూసేందుకు ఒక ఆదివారం వెళ్ళాను. మా కబుర్లయ్యాక అలా షికారుకని బయలుదేరాం. సినిమా హాలు దాకా వచ్చాం. అక్కడే లేడీస్ బుకింగువద్ద సావిత్రిని చూడటం తటస్థించింది. నేను నడక మందం చేశాను. నా వుద్దేశం గ్రహించి రాజు ఆగిపోయాడు.

సావిత్రి ఎవరికోసమో ఎదురుచూస్తోంది. నవనాగరికత ఆమె వేషంలో స్పష్టంగా కనిపిస్తోంది. నవసౌష్ఠవం, వేషధారణ చూస్తే - నిజంగా ఆమె ఎంతో ప్రత్యేకత తీసికున్నట్లు అన్పిస్తుంది.

సాధారణంగా మన హృదయాలను కదిలించే సన్నివేశాలను చూసినప్పుడు - మెదడు మందస్థాయిలో పనిచేయడం సహజం. నాపరిస్థితి అలాగే అయింది. ఒక సిగరెట్టు తీసి ముట్టించాను. నేను ఆమెను చూస్తూనే రాజుతో మాట్లాడుతున్నాను. అది గ్రహించి రాజు రానురాను సంభాషణ తగ్గించాడు.

సావిత్రి ఎవరికోసమో యెదురుచూస్తోంది మధ్యమధ్య టైము చూసుకుంటోంది. ఆమెను గమనిస్తూనేవున్నాను. సినిమా మొదలయ్యేందుకు టైము అయ్యింది. ఆమె మరోసారి వాచీ చూసుకొని విసుగ్గా రిజర్వుడులోకి వెళ్ళి కూర్చుంది. రాజు గబగబావెళ్ళి రెండు రిజర్వు టిక్కెట్లు తెచ్చాడు. మేము లోపలకు వెళ్ళి ఆమెకు వెనకసీట్లో కూచున్నాం అప్పటికింకా ట్రయిల్సు అవుతున్నాయి. సినిమా మొదలయినవరకు ఆమె ఎవరికోసమో ఎదురు చూస్తూనే వుంది. నేనామెను పరిశీలిస్తూనే వున్నాను. ఆమెలో ప్రతికదలిక నన్ను ఆకర్షించింది.

ఎదురుసీట్లో కాళ్ళు పెట్టవద్దని—సినిమాల్లో ఎన్నిస్లయిడ్లు వేసినా చాలామందికి అలవాటు పోదు. అందులో యిటువంటి సమయాలలో మరీను.

నేను ఒకసారి కాలుపెట్టడం, ఆమె సీరియస్‌గా వెనక్కు చూడ్డం, నేను 'సారీ' అని సర్దుకోడం...సెకండ్లల్లోజరిగిపోయింది. నేను రాజు నవ్వుకొన్నాం. అట ముగిసేవరకు నేను ఆమెను చూస్తున్నానో, సినిమా చూస్తున్నానో పక్కనున్న రాజుకే తెలియాలి.

ఆమె జనగణమన పూర్తవకుండానే వెళ్ళిపోయింది.

లైట్లు వేశాక మా రాజు ఆమెకూచున్న చోటునుండి ఒక జేబురుమాలు తీశాడు. అది ఆమెదే. నేనుదాన్ని వాడినుంచి తీసుకున్నా. మేమిద్దరం గబగబా బయటికొచ్చాం. అంత రద్దీలోనూ ఆమెను కొద్దిదూరంలో పోల్చాను. నడకలో కొద్ది స్పీడు పెంచి ఆమెను చేరాం.

(తరువాయి 28వ పేజీలో)

యోగించిన ప్రయోగాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.

\+ + +

♦ రేడియో ధార్మికశక్తి ప్రభావం నుంచి రక్షించే ద్రవ్యాన్ని ఫీబర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన రేడియోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ వారు కనుగొన్నారు. ప్రమాదకరమైన 'ఎక్స్' కిరణ ప్రభావంనుంచి, రేడియోధార్మికశక్తి ప్రభావనుంచి ఇది కాపాడగలదని, దీన్ని తీసుకొన్న రోదసీ యాత్రికులు రేడియో ధార్మిక వలయాన్ని ఎటువంటి ప్రమాదానికి లోను గాకుండా చొచ్చుకుపోవచ్చని నిపుణులు వెల్లడించారు. ఫ్రీబర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులు కనుగొన్న ఈ వినూత్న ద్రవ్యానికి సరయిన పేరు స్ఫురించనందున తాత్కాలికంగా 'పెరిడాక్సల్ ఫాస్ఫేట్' అని నామకరణం చేశారు.

× × +

♦ రాచపుండు అనగానే మనకు మహారాజుల కథలు, రాకుమారుల సాహసాలు గుర్తుకొస్తాయి. అంటే పురాణకాలం నుంచీ నేటివరకూ అది మందులేని వ్యాధే అయిందన్నమాట, కాని యిటీవలన జరిగిన పరిశోధనల్లో వేరుశనగపప్పులో ఆ వ్యాధికి ఉపశమనం కల్గించే గుణముందని వెల్లడయింది. కారణంగా ఆ పప్పులో ఔషధలక్షణం గల ద్రవ్యాన్ని వెలికితీయటానికి పరిశోధన జరుగును

(9వ పేజీ తరువాయి)

కొద్ది నిముషాలు అలాగే గడిచిపోయాయి. ఒక్క చిన్న బొమ్మరాయి ఆ ఒడ్డునుండి జారుకుంటూ క్రిందకు వచ్చి పడింది, నా ఒళ్ళు జలదరించిపోయింది, ఆ దుప్పి యింకా అక్కడనే వుంది. అదికూడా బిక్కు బిక్కుమంటూ ఆ పొద చాటున వుండిపోయింది.'

'అక్కడేదో ఆకుల చప్పుడు వినిపించేసరికి, ఆ దుప్పి ఒక్కసారిగా ఎగిరిపడింది. అది అలా కదిలిందో లేదో, నేను ధైర్యం చిక్కబట్టి, తుపాకీ గురిపెట్టి కాల్చాను.'

'ఆ చీకటిలో నాకేమీ పెద్దగా కనిపించలా!_ అక్కడనుండి లేచి ఆ తుపాకీ గుండు పేలిన చోట వచ్చిన పొగను పరిశీలించాను. అదంతా ఏదో విష వాయువుగా కనిపించింది నాకు. వెంటనే నా టోపిని నెత్తిని పెట్టుకొని, ఆ పిల్ల దుప్పిని భుజాన వేసుకొని_ ఆ డొంకవైపు అదేపనిగా పరుగెత్తడం మొదలెట్టాను. ఎక్కడనో నా కుక్క అరుపు వినవస్తోంది. నా తుపాకి శబ్దంతో అది నా జాడ యిపుడు పసికట్టకలిగి వుంటుంది........'

'ఇప్పటికి ఆ బగ్గీ ఒక కర్రల వంతెనమీదకు వచ్చి చేరింది. అడుగున ప్రవహించే మంచినీటిని చూచి, దాహంతోనున్న ఆ గుఱ్ఱం ఆగిపోయిందక్కడ. కాని బగ్గీ తోలేవాడు కొరతాతో చరిచేసరికి, గుఱ్ఱం ఆగకుండా బగ్గీని లాక్కొని పోయింది.'

ఇంతవరకూ తన 'వేట కథ' చెప్పుతున్న ఆ పెద్ద వేటకాడు తన ఫర్‌కోటులోకి జారబడ్డాడు.

'అయితే ఆ దుప్పిని అక్కడనే వదిలిపెట్టి వచ్చావన్నమాట' అని అడిగాడు రెండవవాడు.

'అవును... రెండో రోజు ఉదయం అక్కడకు వెళ్ళి చూచాను అక్కడేమీ కనిపించలేదు. నా తుపాకీ గురి తప్పినందుకు నాకెంతో సంతోషంగా వుంది తెలుసా.'

ఇద్దరు మౌనం వహించారు.

'మీ జీవితంలో మరెపుడూ చేయని పని మీరు చేశారు. అసలు నన్నడితే ఈ 'వేట'ను పూర్తిగా నిషేధించాలంటాను. ఇదొక ఆనందమా! ఇదొక కాలక్షేపమా! ఇదంతా 'ఖూనీ, పచ్చి ఖూనీ' అని నేనంటాను' అని ఆ బగ్గీ తోలే వ్యక్తి ఉద్వేగంతో అన్నాడు.

బగ్గీని ఆపాడు ఆ తోలే వ్యక్తి. తానన్న మాటలకు వారిద్దరూ ఎదురు సమాధానం చెప్పుతారని, కాని ఎవరూ మాట్లాడలా.

ఆ బగ్గీ తోలే వ్యక్తి గట్టిగా గాలి పీల్చి కొరడాతో గుఱ్ఱాని బాగా అదిలించాడు. గుఱ్ఱం యింటివైపు బగ్గీని లాగుకుంటూ పరుగెత్తింది.

Edited and Published by A.N. Raghavachar, No, 32, Krishnappa Naick Tank St, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press, No. 39, Anderson St., Madras-1